ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి

3 సిద్దిపేట
శనివారం 24 ఫిబ్రవరి 2024

కలెక్టర్‌గా మను చౌదరి

- సాగునీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శిగా ప్రశాంత్ జీవన్‌పాటిల్ బదిలీ


మను చౌదరి

సిద్దిపేట అగ్రికల్చర్, ఫిబ్రవరి 23: సిద్దిపేట కలెక్టర్‌గా మిక్కిలినేని మను చౌదరి నియమితులయ్యారు. ఇంత కాలం కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించిన ప్రశాంత్ జీవన్‌పాటిల్‌ను సాగునీటి పారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శిగా బదిలీ అయ్యారు. ఈ మేరకు సీఎస్ శాంతకుమారి శుక్రవారం ఉత్తర్వులను జారీ చేశారు.

ప్రశాంత్ జీవన్‌పాటిల్ స్వస్థలం మహారాష్ట్ర. 2011 బ్యాచ్‌కు చెందిన ఆయన సిద్దిపేట కలెక్టర్‌గా జూన్ 13, 2022 నుంచి బాధ్యతలు నిర్వర్తించారు. వివాదరహితుడు, సమర్థవంతమైన అధికారిగా ఆయనకు పేరుంది. వరంగల్ రూరల్, వరంగల్ అర్బన్, నల్లగొండ కలెక్టర్‌గా విధులు నిర్వర్తించారు.

తల్లి ఆశయం కోసం..

సిద్దిపేట నూతన కలెక్టర్‌గా రానున్న మిక్కిలినేని మను చౌదరి స్వస్థలం ఖమ్మం జిల్లా మధిర మండలం దెందుకూరు. ఆయన తండ్రి రాజబాబు ఓరియెంట్ సిమెంట్ కంపెనీలో సీనియర్ కెమిస్ట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. తల్లి భారతి కోరిక మేరకు మను చౌదరి సివిల్స్‌లో తొలి ప్రయత్నంలోనే 2017లో ఆలిండియా 36వ ర్యాంకు సాధించాడు. మనుచౌదరి గతంలో నాగర్ కర్నూల్, కామారెడ్డి అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వర్తించారు. ప్రస్తుతం ఆయన సిద్దిపేట కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు.


కోహెడ మండలం తంగళ్లపల్లి సమ్మక్క గద్దెల వద్ద కిక్కిరిసిన జనం


కొమురవెల్లిలో సమ్మక్కను దర్శించుకుంటున్న భక్తులు

జన జాతర

సిద్దిపేట జిల్లాలోని సమక్క, సారలమ్మ జాతరకు శుక్రవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి ఒడి బియ్యంతో పాటు నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించారు. ఆలయాల సమీపాల్లో గుడారాలు వేసుకుని విడిది చేశారు. తమ కోర్కెలు నెరవేరాలని అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకుని సహపంక్తి భోజనాలు చేశారు. కొన్ని ఆలయాల వద్ద భక్తులకు అన్నదానం చేశారు.

8 లో..


దూళిమిట్ట మండలం కూటిగల్ జాతరలో ఏర్పాటైన దుకాణాలు


ఓఆర్ఆర్ రెయిలింగ్‌ను ఢీకొన్న లాస్యనందిత కారు



ఉలిక్కిపాటు

ఓఆర్ఆర్‌పై కారు ప్రమాదంతో అలజడి
కంటోన్మెంట్ ఎమ్మెల్యే మృతితో దిగ్భ్రాంతి



- హుటాహుటిన పటాన్‌చెరుకు చేరుకున్న మాజీ మంత్రి హరీశ్‌రావు
- సంతాపం తెలిపిన బీఆర్ఎస్ నాయకులు

పటాన్‌చెరు, ఫిబ్రవరి 23: పటాన్‌చెరు పట్టణ శివార్లలో ఔటర్ రింగ్‌రోడ్డుపై శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత మృతి చెందడంతో పారిశ్రామికవాడ ప్రజలు ఉలిక్కిపడ్డారు. ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసి మూడు నెలలు కాకుండానే ఆమె మృతిచెందడాన్ని బీఆర్ఎస్ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయి. విషయం తెలియగానే మాజీ మంత్రి, బీఆర్ఎస్ అగ్రనేత హరీశ్‌రావు స్థానిక బీఆర్ఎస్ నాయకులను అలర్ట్ చేసి, హుటాహుటిన పటాన్‌చెరుకు చేరుకున్నారు. అప్పటికే పటాన్‌చెరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి లాస్యనందిత మృతదేహాన్ని తరలించారు. భారతీనగర్ కార్పొరేటర్ సింధుఆదర్శరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి, ఆదర్శరెడ్డి, యాదగిరియాదవ్, విజయ్‌కుమార్, గూడెం విక్రంరెడ్డి తదితరులు ఆసుపత్రికి చేరుకున్నారు. కొద్దిసేపటికి కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరుకుని ఎమ్మెల్యే మృతదేహాన్ని చూసి కుప్పకూలగా హరీశ్‌రావు వారిని ఓదార్చారు. అనంతరం పోస్టుమార్టం నిర్వహించేందుకు ఎమ్మెల్యే మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. మరోవైపు ఘటనా స్థలానికి కూడా పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు చేరుకున్నారు. ప్రమాద స్థలంలో క్లూస్‌టీం ఆధారాలను సేకరించారు. ప్రమాద స్థలం నుంచి ధ్వంసమైన కారును ముత్తంగి ఔటర్ రింగురోడ్డు జంక్షన్ వద్దకు తరలించారు. పటాన్‌చెరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

నేతల సంతాపం

ఉజ్వల భవిష్యత్తు ఉన్న యువ ఎమ్మెల్యే లాస్యనందిత రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలవడంపై ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్‌రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలిగించాలని ప్రార్థించారు. అలాగే, మాజీ శాసనమండలి స్పీకర్ వి.భూపాల్‌రెడ్డి, కార్పొరేటర్లు సింధు ఆదర్శరెడ్డి, మెట్టుకుమార్‌యాదవ్, పుష్పనగేష్, జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సఫానాదేవ్, శంకర్‌యాదవ్, మాజీ సర్పంచ్ దేవేందర్‌రాజు, గూడెం మధుసూదన్‌రెడ్డి, కొలన్‌బాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్లు పాండురంగారెడ్డి, కొలన్‌రోజారెడ్డి, లలితసోమిరెడ్డి, జడ్పీటీసీలు సుధాకర్‌రెడ్డి, సుప్రజవెంకట్‌రెడ్డి, కుమార్‌గౌడ్, ఎంపీపీలు ప్రవీణభాస్కర్‌రెడ్డి, సుష్మవేణుగోపాల్‌రెడ్డి, ఈర్లదేవానంద్ తదితరులు నివాళులర్పించారు.


ప్రమాద తీవ్రతకు పగిలిపోయిన కారులోని బెలూన్లు, రక్తసిక్తమైన కారు లోపలి భాగం


హుస్నాబాద్ బస్టాండ్‌లో ప్రయాణికులతో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

ఆర్టీసీ పాత్ర కీలకం

- మేడారం జాతర విజయవంతం వెనుక కార్మికుల శ్రమ ఉంది
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, ఫిబ్రవరి 23 : మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర విజయవంతం కావడంలో ఆర్టీసీది కీలక పాత్ర అని రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ వ్యాఖ్యానించారు. శుక్రవారం ఆయన హుస్నాబాద్‌లోని ఆర్టీసీ బస్టాండ్‌ను సందర్శించి మేడారం వెళ్లే ప్రయాణికులతో మాట్లాడారు. అనంతరం బస్టాండ్‌లో సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పొన్నం విలేకరులతో మాట్లాడారు. ఆర్టీసీ కార్మికుల శ్రమతోనే జాతర విజయవంతమైందన్నారు. ఈసారి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో సంస్థతో పాటు ప్రభుత్వంపై మరింత బాధ్యత పెరిగిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా జాతర సజావుగా జరిగిందని స్పష్టం చేశారు. మేడారం వెళ్లిన భక్తులను గమ్యస్థానాలకు చేరవేయడానికి ఆర్టీసీ మరింత కృషి చేస్తుందని, మేడారం జాతరకు మహిళలకు ఉచిత ప్రయాణం సాహసోపేత నిర్ణయమని తెలిపారు. నష్టాలు లేకుండా సంస్థ లాభాల్లోకి వెళుతుందని పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికులకు పాతరుణాలు తప్ప సంస్థ నిర్వాహణకు సంబంధించి యథావిధిగా ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. వారికి సంబంధించిన పీఆర్సీపై కూడా చర్చ జరుగుతుందని దీనిపై ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని బస్సులు రాబోతున్నాయని వెల్లడించారు. ఆర్టీసీకి పూర్వవైభవం తీసుకొస్తామని పొన్నం ప్రభాకర్ తెలిపారు. అనంతరం మేడారం వెళ్తున్న ఆర్టీసీ బస్సులోని కండక్టర్లు, డ్రైవర్లకు సిద్ధరామేశ్వర, రాజేశ్వర ఫౌండేషన్ ఏర్పాటు చేసిన అల్పాహార కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రారంభించారు. అక్కడే ఉన్న ఆటో డ్రైవర్లతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిత్తారి రవీందర్, కాంగ్రెస్ నాయకులు బంక చందు, ఎండి హసన్, అక్కు శ్రీనివాస్, కౌన్సిలర్లు వల్లపు రాజు, సది, నర్సాగౌడ్, మైదంశెట్టి వీరన్న, రాగి కవిత, పలువురు ఉన్నారు.

అటకెక్కినట్టేనా?

- నాచగిరి, కొండపోచమ్మ ఆలయాల అభివృద్ధికి గత ప్రభుత్వం హామీ
- నిధులు విడుదల కాక అభివృద్ధి నోచని వైనం
- కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టిసారించి నిధులు విడుదల చేయాలని భక్తుల వేడుకోలు

గజ్వేల్, ఫిబ్రవరి 23: భక్తులు తమ కష్టాలు తొలగాలని, సుఖసంతోషాలతో ఉండాలని, జీవితంలో వృద్ధిలోకి రావాలని ఇష్టదైవాన్ని ప్రార్థిస్తుంటారు. వీలైతే ఆలయాలకు వెళ్లి మొక్కులు తీర్చుకుంటారు.. అయితే, భక్తుల మొర ఆలకించే దేవదేవుల ఆలయాలే అభివృద్ధికి ఆమడదూరంలో ఉంటున్నాయి. సాక్షాత్తు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలు కూడా నీటిమూటలుగానే మారాయి.

2020వ సంవత్సరం మే 29న కొండపోచమ్మసాగర్ జలాశయం ప్రారంభం సందర్భంగా అప్పటి సీఎం కేసీఆర్ తన సొంత నియోజకవర్గమైన గజ్వేల్‌లో అత్యంత ప్రాచుర్యం కలిగిన వర్గల్ మండలం నాచగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయం, జగదేవ్‌పూర్ మండలం తీగుల్ నర్సాపూర్ గ్రామంలో కొలువై ఉన్న కొండపోచమ్మ ఆలయాలను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. రూ.100 కోట్లతో లక్ష్మీనరసింహస్వామి, రూ.20కోట్లతో కొండపోచమ్మ ఆలయాల రూపురేఖలు మారుస్తామని పేర్కొన్నారు. కానీ ఆ దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. నేటికీ ఆ ఆలయాల అభివృద్ధిపై నీలినీడలు కమ్ముకున్నాయి. హైదరాబాద్‌కు అతి చేరువన ఉన్న ఈ ఆలయాలను అభివృద్ధి చేస్తే భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఆ ప్రాంతాలు కూడా పర్యాటకంగా అభివృద్ధే వీలుంటుంది. కానీ, గత ప్రభుత్వ హామీలు కాగితాలకే పరిమితమయ్యాయి. పైపెచ్చు రూ.10కోట్ల ప్రత్యేక నిధులతో మర్కుక్ మండలం వరదరాజ్‌పూర్‌లో వరదరాజస్వామి ఆలయాభివృద్ధికి నిధులు మంజూరు చేసినా ఇప్పటికీ పూర్తిస్థాయిలో విడుదల కాలేదు. ఫలితంగా సదరు కాంట్రాక్టర్ పనులను నిలివేశాడు. ఇప్పటికే ఆ కాంట్రాక్టర్‌కు రూ.కోట్లలో బకాయిలు రావాల్సి ఉన్నట్లు తెలిసింది.


వర్గల్ మండలం నాచారంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయం


జగదేవ్‌పూర్ మండలం తీగుల్ నర్సాపూర్‌లోని కొండపోచమ్మ ఆలయం

చరిత్ర కలిగిన ఆలయాలు

కొమురవెల్లి మల్లికార్జునస్వామి దర్శనం అనంతరం ఆయన చెల్లి కొండపోచమ్మను దర్శించుకుంటే ముక్తి లభిస్తుందన్న నమ్మకంతో ఆలయం విశేష ప్రాచుర్యం పొందింది. జనవరి నుంచి ఏప్రిల్ వరకు ఇక్కడ జాతర సాగుతుంది. వేల సంఖ్యలో ప్రతి ఆది, సోమ, మంగళవారాల్లో భక్తులు ఈ ఆలయానికి వస్తుంటారు. గతంలో కొమురవెల్లి వరంగల్ జిల్లాలో, కొండపోచమ్మ ఆలయం మెదక్ జిల్లాలో ఉండడంతో ఇరు ఆలయాలు అభివృద్ధికి దూరంగా ఉండేవి. ప్రస్తుతం జిల్లాల పునర్విభజన అనంతరం కొమురవెల్లి మల్లికార్జునస్వామి, కొండపోచమ్మ ఆలయాలు సిద్దిపేట జిల్లాలోకి రావడంతో కాస్త అభివృద్ధిలోకి వచ్చాయి. మాజీ సీఎం కేసీఆర్ హామీతో ఆలయాలు మరింత అభివృద్ధి చెందుతాయని ఆశించినా ఫలితం మాత్రం శూన్యం

కొత్త ప్రభుత్వమైనా నిధులిచ్చేనా?

కాంగ్రెస్ ప్రభుత్వం గజ్వేల్ నియోజకవర్గంలోని ప్రముఖ ఆలయాలైన నాచగిరి, కొండపోచమ్మ ఆలయాలతో పాటు జీర్ణోద్ధరణ జరుగుతున్న వరదరాజస్వామి ఆలయానికి నిధులు విడుదల చేస్తుందా? అన్న ప్రశ్న అందరి మెదళ్లలో నానుతున్నది. ఇప్పటికే ఈ నియోజకవర్గానికి భారీగా నిధులు వచ్చాయన్న ప్రచారం ఉన్న నేపథ్యంలో అసలు అభివృద్ధే జరగని ఈ దేవాలయాలపైనైనా రాష్ట్ర ప్రభుత్వం దృష్టిసారించాలని, పర్యాటకంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే దేవాలయాల అభివృద్ధి జరగాలని ప్రజలు కోరుతున్నారు.

పెద్దరాజుపేటలో రేషన్ బియ్యం పట్టివేత

చేర్యాల, ఫిబ్రవరి 23 : చేర్యాల మండలం పెద్దరాజుపేటకు చెందిన నూనె వెంకటేష్ ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన 43 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని కొమురవెల్లి పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. పక్కా సమాచారం మేరకు ఎస్ఐ రాజు సిబ్బందితో కలిసి అతడి ఇంట్లో దాడులు చేసి పీడీఎస్ రైస్ పట్టుకున్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు.


పట్టుబడిన రేషన్ బియ్యంతో పోలీసులు



సంధ్య 35 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

భ్రమరాంబ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45	రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 2.15,6.15,9.15	ప్రశాంత్ 70ఎంఎం - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

తార్నాక కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 2.00,6.00,9.00	సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 2.00,6.00,9.00	స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటెదాన్ 11.15,6.15,9.00

ఏసియన్ సత్యం - అమీర్‌పేట 11.00,1.50,7.30,10.15	PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 11.15,8.00	సినీ ప్లానెట్ - కొంపల్లి 1.55,7.25,10.20
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 2.40pm	PVR అట్రియమ్ - గచ్చిబౌలి 1.30,7.50	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00,1.50,7.40,10.40
AMB ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.45,1.30,7.45,10.35	PVR ఎస్2 నోము - మల్లాపూర్ 1.00,10.10	రాధిక - కాప్రా 11.05,7.40,10.45
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.30,7.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.40,10.00	ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.55,7.35,10.30
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 11.00,8.00	సినిమాస్ - బాలానగర్ 1.40,10.50	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15,9.00
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.10,8.00	సినిమాస్ - చందానగర్ 1.40,10.00	జె.పి.సినిమాస్ - చందానగర్ 11.05,1.35,4.50,7.45,10.40
INOX వెర్టెక్స్ సత్య - కవాడిగూడ 5.00,10.40	లక్ష్మీనరసింహ - మియాపూర్ 1.35,8.00	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 11.05,1.55,4.30,7.40,10.40
INOX అశోకా - కూకట్‌పల్లి హై జంక్షన్ 5.00,10.40	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.35,8.00	లక్ష్మీకళ - మూసాపేట్ 11.40,6.30,9.40
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.55,8.10	మూవీటైమ్ - అమీర్‌పేట 11.15,4.30,10.00	ఏసియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 11.10,1.55,7.40,10.35
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.45,8.00,10.45	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 11.30,2.30,10.40	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.30,9.15
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 1.35,8.00	స్కైమాల్ - సనత్‌నగర్ 10.30,7.15	షా షహెన్‌షా - చింతల్ 2.45,9.45
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.55,8.05	మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.45,4.55	జిపిఆర్ - కూకట్‌పల్లి 10.30,7.15,10.15
PVR గలేరియా - పంజాగుట్ట 1.25,8.10	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 11.30,5.10,10.45	మూవీమ్యాక్స్ - మౌలాలి 11.00am
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 1.30,8.10	మంత్రామాల్ - అత్తాపూర్ 5.05,10.40	
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.25,10.30	సుధా - శాలిబండ 12.00,5.15,10.30	
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 1.30,10.55	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 5.40,11.15	
	టివోలి - సికింద్రాబాద్ 4.50pm	
	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.45,7.30	


జెమిని కాంప్లెక్స్ - వరంగల్	శ్రీదేవి ఎ/సి - హన్మకొండ	ప్రతిమ ఎ/సి - కరీంనగర్	తిరుమల - మహబూబ్‌నగర్	విక్టోరియా సినీప్లెక్స్ - మిర్యాలగూడ	విష్ణురాం సినిమాస్ - కోదాడ	గీతా ఎ/సి - నిజామాబాద్	జీవన్‌రెడ్డి మాల్ - ఆర్మూర్
ఎస్2 70 - వరంగల్	శ్రీనివాస - కరీంనగర్	వినోద 70ఎంఎం - ఖమ్మం	వెంకటేశ్వర - గద్వాల్	తిరుమల - సూర్యాపేట	జెమిని - మంచిర్యాల	వేణుమాల్ - నిజామాబాద్	మిరాజ్ 70ఎంఎం - రాయచూర్

GEETHA FILM DISTRIBUTORS




బస్టాండ్ పార్కింగ్‌కు.. ప్రయాణికులు ఎండకు

గుమ్మడిదల కానుకుంట చౌరస్తాలోని ప్రభుత్వ స్థలంలో కొన్నేళ్ల క్రితం లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన ప్రయాణ ప్రాంగణం నిరుపయోగంగా మారింది. బస్టాండ్ ప్రాంగణంలోకి ఆర్టీసీ బస్సులు రాకుండా మెదక్ హైదరాబాద్ జాతీయ రహదారిపైనే ఎక్కించుకోవడం, దించడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రయాణికులకు రోడ్డుపైనే ఎండకు నిలబడి ఆర్టీసీ బస్సుల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం ప్రయాణ ప్రాంగణం వాహనదారుల పార్కింగ్‌కు అడ్డాగా మారింది. – గుమ్మడిదల, (ఆంధ్రజ్యోతి)ఫిబ్రవరి 23



దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30	మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15	మహాలక్ష్మి 70 - కొత్తపేట 11.15,6.15


ప్రసాద్స్ - ఎన్‌టిఆర్ గార్డెన్స్ 9.10am	PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 1.25pm	ఏషియన్ సత్యం - అమీర్‌పేట 10.40am	సినిమాస్ - చందానగర్ 10.50pm
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.20pm	PVR అట్రియమ్ - గచ్చిబౌలి 4.25pm	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.30pm	లక్ష్మీనరసింహ - మియాపూర్ 5.00pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.00pm	PVR ఎస్2 నోము - మల్లాపూర్ 1.30pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 4.25pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.40pm
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 5.00pm	INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 4.40pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.25pm	విజయలక్ష్మి - ఎల్బీనగర్ 11.00,4.30
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 2.35pm	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.50pm	ఏషియన్ రాధిక - కాప్రా 1.35pm	టివోలి - సికింద్రాబాద్ 11.00am
PVR గలేరియా - పంజాగుట్ట 5.00pm	INOX వెర్టెక్స్ సత్య - కవాడిగూడ 10.40pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.35pm	జిపిఆర్ - కూకట్‌పల్లి 1.30pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 11.00pm	INOX అశోకా - కూకట్‌పల్లి హై జంక్షన్ 10.40am	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 7.35pm	మూవీటైమ్ - అమీర్‌పేట 10.00pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 4.50pm	మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.30am	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30pm	మూవీమ్యాక్స్ - మౌలాలి 6.30pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 7.45pm	మంత్రామాల్ - అత్తాపూర్ 2.50pm	సినిమాస్ - బాలానగర్ 10.50pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.35,4.30

లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట 11.30pm	వెంకటరమణ పద్మావతి 70ఎంఎం - కాచిగూడ 11.30 AM	నర్తకి 70 - అల్వాల్ 11.30,2.30,6.00,9.00
తార్నాక - ఇసిఐఎల్ 11.00,2.15,6.15,9.15	సాయిపూజ 70ఎంఎం - సూరారం 11.00,2.00,6.00,9.00	మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00	లక్ష్మి 70 - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00	వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00	సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00	రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.30,2.30
SV సినీస్క్వేర్ 70 - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00	వెంకటసాయి 70 - కీసర 11.00,2.00,6.00,9.00	ఆరాధన - తార్నాక 11.00,2.00,9.00

వెంకటరామ - వరంగల్	శ్రీనివాస - మహబూబ్‌నగర్	లక్ష్మీశ్రీనివాస - మణుగూరు	శ్రీనివాస ఎ/సి - మిర్యాలగూడ	లక్ష్మీశ్రీనివాస 70 - మధిర	వెంకటరమణ - పెద్దపల్లి	సీతారామ - సంగారెడ్డి
ఎస్2 - వరంగల్	శ్రీదేవి మాల్ - హన్మకొండ	మహేశ్వరి 70 - కొత్తగూడెం	తిరుమల ఎ/సి - నల్గొండ	లక్ష్మీశ్రీనివాస - అశ్వారావుపేట	అన్నపూర్ణ 70 - జమ్మికుంట	తిరుమల 70 - గజ్వేల్
సాయిరాం ఎ/సి - ఖమ్మం	అశోక 70 - హన్మకొండ	బాలాజీ 70 - ములుగు	ప్రియా డీలక్స్ - కామారెడ్డి	బాలాజీ 70 - సత్తుపల్లి	శివసాయి 70 ఎ/సి - విజా	విక్టోరియా 70 - మిర్యాలగూడ
ప్రతిమ - కరీంనగర్	మల్టీప్లెక్స్ - గద్వాల్	ఊర్వశి 70 - భూపాలపల్లి	ఊర్వశి 70 - గోదావరిఖని	స్వర్ణ క.మం - జనగాం	రామకృష్ణ ఎ/సి - తొర్రూర్	అంబేద్కర్ 70 - చౌటుప్పల్
శివ 70ఎంఎం - కరీంనగర్	పార్థసారథి - కల్వకుర్తి	బృందావన్ 70 - ఆర్మూర్	సాయిబాబా 70 - షాద్‌నగర్	కాకతీయ 70 - పరకాల	వెంకటేశ్వర - మంచిర్యాల	భద్రాద్రి 70ఎంఎం - భువనగిరి
శ్రీనివాస 70 - కరీంనగర్	విజయభాస్కర్ - భద్రాచలం	భవాని 70ఎంఎం - కాజీపేట	లక్ష్మి 70ఎంఎం - ఆందూర్	నటరాజ్ ఎ/సి - సిరిసిల్ల	కమల 70ఎంఎం - భైంసా	మిరాజ్ - రాయచూర్
గీతా - నిజామాబాద్	జిఎంఆర్ 70 - కోదాడ	శాంతి 70ఎంఎం - మర్రిపెడ	మహేశ్వరి - జహీరాబాద్	నటరాజ్ - ఆదిలాబాద్	మహేంద్ర - లక్సెట్టిపేట	పూర్ణిమ - రాయచూర్
తిరుమల - సూర్యాపేట	రంగ 70 ఎంఎం - కోదాడ	పిక్చర్‌ప్యాలెస్ - ఆసిఫాబాద్	మహేశ్వరి - సదాశివపేట	శ్రీరామ ఎ/సి - జగిత్యాల	లక్ష్మీశ్రీనివాస - మధిర	శివశక్తి 70 - గంగావతి
వేణుమాల్ - నిజామాబాద్	శాంతి 70 ఎ/సి - పొట్టి	సీతారామ 70 - ఇల్లందు	శ్రీనివాస ఎ/సి - సిద్దిపేట	శ్రీనివాస 70 - జడ్చర్ల	శ్రీనివాస - హుజూర్‌నగర్	శరణబసవేశ్వర - సింధనూర్
పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్	లక్ష్మి 70 - మహబూబాబాద్	శ్రీకృష్ణ 70 - అలియాబాద్	సీతారామ - మణుగూరు	వెంకటేశ్వర ఎ/సి - మధిర	శ్రీనివాస - ఆమనగల్	లక్ష్మి 70 ఎంఎం - కర్నూలు
	వెంకటేశ్వర 70 - దేవరకొండ	వెంకటేశ్వర థియేటర్ - నర్సంపేట	శాంతి 70 - మర్రిపెడ			మల్లికార్జున 70 - మాన్వి

SRI VIJAYA FILMS

A NEW ERA BLOCKBUSTER నేడే చూడండి



సప్తగిరి 70 ఎంఎం- ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30	SVC శివశక్తి 70 ఎంఎం - కాప్రా 11.00,2.00,6.00,9.00

మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 6.00,9.00	శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 6.30,9.30
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 6.30,9.30	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.30,2.30
తార్నాక కాంప్లెక్స్ - ఇసిఐఎల్ 11.00,6.00	శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 6.00,9.00
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.30,9.30	శ్రీ రమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 6.15,9.15
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,6.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.15,11.55,8.10	ఏషియన్ సత్యం - అమీర్‌పేట 4.25,10.25
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30,7.30	సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.35,1.30,7.25
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.05,7.30	సినీ ప్లానెట్ - కొంపల్లి 4.15,10.35
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,4.40,7.20,10.50	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.45,7.15
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 11.00,10.50	ఏషియన్ రాధిక - కాప్రా 10.45,7.15
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.10,8.00	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.45,7.35
PVR గలేరియా - పంజాగుట్ట 11.05,4.30,11.00	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.40,4.25,10.30
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 2.20,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 4.50,10.50
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 11.00,8.00	సినిమాస్ - బాలానగర్ 1.50,7.50
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 2.45,8.00	సినిమాస్ - చందానగర్ 1.50,7.50
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.25,7.20	లక్ష్మీనరసింహ - మియాపూర్ 11.45,10.50
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 11.35,7.30	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 7.50,10.50
PVR ఎస్2 నోము - మల్లాపూర్ 4.40,10.40	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 7.30,10.30
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.50,1.45,7.50	మూవీటైమ్ - అమీర్‌పేట 10.00,1.30,7.30
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 10.00,4.30,10.50	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 10.00,2.30,8.00,10.45
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.30,7.30,10.30	స్కైమాల్ - సనత్‌నగర్ 1.15,7.15
INOX వెర్టెక్స్ సత్య - కవాడిగూడ 11.10,2.10,7.50	టివోలి - సికింద్రాబాద్ 5.00,10.40
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి హై జంక్షన్ 11.10,2.10,7.50	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.50pm
మంజీరామాల్ - కూకట్‌పల్లి 2.40,7.50	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 2.10,7.45	షా షహెన్‌షా - చింతల్ 11.30,6.30
మంత్రామాల్ - అత్తాపూర్ 2.10,7.45	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.30,9.30
సుధా - శాలిబండ 2.40,7.55	మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 2.10,7.45	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.45,4.15,10.35

జెమిని కాంప్లెక్స్ - వరంగల్	శ్రీనివాస - కరీంనగర్	విక్టోరియా సినీప్లెక్స్ - మిర్యాలగూడ	కృష్ణ కమం - జనగాం
ఎస్2 70 - వరంగల్	వేణుమాల్ - నిజామాబాద్	తిరుమల - సూర్యాపేట	నారాయణ 70ఎంఎం - నిర్మల్
శ్రీదేవి ఎ/సి - హన్మకొండ	సినిమాస్ 70 - ఆర్మూర్	విష్ణురాం సినిమాస్ - కోదాడ	ఈశ్వర్ మాల్ - సూర్యాపేట
ఆదిత్య 70ఎంఎం - ఖమ్మం	తిరుమల - మహబూబ్‌నగర్	జెమిని - మంచిర్యాల	వెంకటేశ్వర 70ఎంఎం - చొప్పదండి
ప్రతిమ ఎ/సి - కరీంనగర్	పరమేశ్వరి ఎ/సి - షాద్‌నగర్	వెంకటేశ్వర 70 - నల్గొండ	మిరాజ్ 70ఎంఎం - రాయచూర్
సాయికృష్ణ ఎ/సి - కరీంనగర్	మల్టీప్లెక్స్ ఎ/సి - గద్వాల్	విష్ణురూప 70 - కొత్తగూడెం	

SUPER HIT నేడే చూడండి



లక్ష్మీకళ - మూసాపేట్ 11.30am	లక్ష్మీనరసింహ - మియాపూర్ 2.45pm
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 4.40pm	టివోలి - సికింద్రాబాద్ 4.40pm

AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.50am	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 3.05pm
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 5.00pm	మంత్రామాల్ - అత్తాపూర్ 5.40pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 8.50pm	సుధా - శాలిబండ 2.25pm
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 2.25pm	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 3.10pm
PVR గలేరియా - పంజాగుట్ట 12.10pm	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 1.55pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 6.00pm	సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.45pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 4.40pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40am
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 1.50pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.50pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 5.40pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.40pm
PVR ఎస్2 నోము - మల్లాపూర్ 1.30pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.45am
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 2.00pm	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.20pm
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 1.50pm	సినిమాస్ - బాలానగర్ 8.15pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 2.40pm	సినిమాస్ - చందానగర్ 8.15pm
INOX వెర్టెక్స్ సత్య - కవాడిగూడ 12.10pm	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.45pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి హై జంక్షన్ 1.50pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 7.30pm

SUPER HIT నేడే చూడండి



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00am
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - అబిడ్స్ 6.00,9.15

సత్యం - అమీర్‌పేట్ 1.35pm	PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 1.35pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 4.30pm
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.20pm	PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 4.20pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.45,7.25
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 1.10pm	PVR పివిఆర్ - ముసారాంబాగ్ 1.35pm	రాధిక - కాప్రా 4.15pm
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 1.40pm	PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 4.40pm	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.30pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 4.30pm	PVR అట్రియమ్ - గచ్చిబౌలి 4.20pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.25,7.15
INOX వెర్టెక్స్ సత్య - కవాడిగూడ 4.45pm	PVR ఎస్2 నోము - మల్లాపూర్ 3.50pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.20pm
INOX అశోకా - కూకట్‌పల్లి హై జంక్షన్ 4.35pm	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 3.40pm	లక్ష్మీకళ - మూసాపేట్ 6.15pm
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.30pm	సినిమాస్ - బాలానగర్ 3.40pm	సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.15,10.35
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.30pm	సినిమాస్ - చందానగర్ 3.40pm	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 6.00pm
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.20pm	మంత్రామాల్ - అత్తాపూర్ 4.05pm	షా షహెన్‌షా - చింతల్ 6.15pm
PVR గలేరియా - పంజాగుట్ట 4.50pm	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 1.15pm	జిపిఆర్ - కూకట్‌పల్లి 4.45pm

CONTACT NO: 6309706910

SUPER HIT నేడే చూడండి



రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00am	తార్నాక - ఇసిఐఎల్ 6.00pm	శ్రీరమణ 70 - అంబర్‌పేట 11.00am

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00am	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 5.10pm
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 5.25pm	మంత్రామాల్ - అత్తాపూర్ 1.25pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.10pm	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 5.05pm
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 5.20pm	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.25pm
PVR గలేరియా - పంజాగుట్ట 5.25pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 1.35pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 4.55pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.55am
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.30pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.40pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 5.00pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 7.15pm
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 1.55pm	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.00pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 4.30pm	సినిమాస్ - బాలానగర్ 1.00pm
PVR ఎస్2 నోము - మల్లాపూర్ 10.35pm	సినిమాస్ - చందానగర్ 1.00pm
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 2.40pm	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.15pm
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 10.40pm	మూవీటైమ్ - అమీర్‌పేట 2.00pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 7.35pm	టివోలి - సికింద్రాబాద్ 11.45am
INOX వెర్టెక్స్ సత్య - కవాడిగూడ 1.00pm	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 10.30pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి హై జంక్షన్ 4.45pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.35pm

PVR ఎస్2 సినిమాస్ - వరంగల్	PVR వేణు మాల్ - నిజామాబాద్	PVR జీవన్‌రెడ్డి మాల్ - ఆర్మూర్	మిరాజ్ సినిమాస్ - రాయచూర్

విజయవంతమైన 3వ వారం



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30	కోణార్క్ 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 2.40,8.10	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 7.45pm
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 4.15pm	స్కైమాల్ - సనత్‌నగర్ 9.45pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.30pm	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.45pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30pm	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.00pm
మూవీటైమ్ - అమీర్‌పేట 9.45pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.25pm

GLOBAL CINEMAS LLP



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.15,6.00,9.15	SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45	రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.45

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 2.30,10.30	సత్యం - అమీర్‌పేట 1.40,7.45,10.25
AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.20,4.35,7.30,10.40	సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.50,10.25
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.05,10.30	సినీ ప్లానెట్ - కొంపల్లి 1.35,7.35
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.10,7.50,11.00	సినీస్క్వేర్ - ఉప్పల్ 4.25,10.20
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 2.00pm	ఏషియన్ రాధిక - కాప్రా 4.40,10.35
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.00,11.00	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.35,10.25
PVR గలేరియా - పంజాగుట్ట 11.05,8.00	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.40,7.35
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 11.20,7.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 7.50pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 11.00,11.00	సినిమాస్ - బాలానగర్ 4.50pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 11.45,11.00	సినిమాస్ - చందానగర్ 4.50pm
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 2.00pm	లక్ష్మీనరసింహ - మియాపూర్ 1.40pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 11.20,10.30	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.40pm
PVR ఎస్2 నోము - మల్లాపూర్ 7.40pm	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 4.15,10.30
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 4.10,10.40	మూవీటైమ్ - అమీర్‌పేట 7.30pm
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 2.00pm	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 12.00,5.30
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 5.00,10.30	స్కైమాల్ - సనత్‌నగర్ 4.00pm
INOX వెర్టెక్స్ సత్య - కవాడిగూడ 2.20,7.50	టివోలి - సికింద్రాబాద్ 7.40pm
INOX అశోకా - కూకట్‌పల్లి హై జంక్షన్ 1.45,7.30	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 7.30,10.30
మంజీరా మాల్ - కూకట్‌పల్లి 4.30pm	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.00,9.15
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 4.30pm	షా షహెన్‌షా - చింతల్ 2.30,9.30
మంత్రామాల్ - అత్తాపూర్ 12.00,7.00	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.30,1.30,4.30,7.30,10.30
సుధా - శాలిబండ 4.25pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.40,7.40
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 12.00,10.40	

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 11.15,2.30,6.15,9.30	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15	శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.30	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15
తార్నాక కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00	వైజయంతి 70 ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00	సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ 11.00,2.15,6.00,9.15	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.15,6.00,9.15	ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15	వెంకటేశ్వర ఎ/సి - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
ఎస్2 - వరంగల్
అమృత 70 - హన్మకొండ
శ్రీదేవి - హన్మకొండ

ఖమ్మం

కరీంనగర్

నిజామాబాద్

మహబూబ్‌నగర్

నల్గొండ

ఆదిలాబాద్

మెదక్

రంగారెడ్డి



మొక్కులు సమర్పించేందుకు వచ్చిన భక్తులతో కిక్కిరిసి పోయిన గద్దెల ప్రాంగణం




తల్లుల ప్రసాదం కోసం ఎగబడుతున్న భక్తులు



తల్లుల దర్శనం కోసం క్యూ లైన్లలో బారులుదీరిన భక్తులు



తిరుగు ప్రయాణం కోసం ఆర్టీసీ క్యూ లైన్లలో జనం



తిరుగుపయనమైన భక్తులతో ఆర్టీసీ బస్టాండ్ క్యూలైన్లు, భక్తులను తరలించేందుకు సిద్ధంగా ఉన్న బస్సులు

భక్త జన హోరు..

▸▸ వనదేవతల రాకతో పోటెత్తిన భక్తులు ▸▸ నిరంతరాయంగా దర్శనాలు ▸▸ మొక్కులు చెల్లించుకున్న సీఎం, గవర్నర్



మేడారం, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరలో మూడోరోజు శుక్రవారం కూడా భక్తులు జోరుగా మొక్కులు సమర్పించుకున్నారు. తల్లుల దర్శనాలు నిరంతరాయంగా కొనసాగుతుండగా తరలివస్తున్న భక్తులతో గద్దెల ప్రాంగణం పోటెత్తుతోంది. క్యూలైన్లన్నీ కిటకిటలాడుతున్నాయి. వీఐపీ ప్రవేశ ద్వారాల వద్ద కూడా భక్తులు పెద్ద సంఖ్యలో వేచిచూస్తుండడంతో అడుగుతీసి అడుగు వేయలేని పరిస్థితి. గురువారం రాత్రి సమ్మక్క గద్దెపైకి చేరుకున్న తర్వాత భక్తులు మొక్కులు చెల్లించుకోవడం మరింత జోరందుకుంది.

ప్రముఖుల తాకిడి

జాతరలో శుక్రవారం వీఐపీల తాకిడి పెరిగింది. ప్రముఖులంతా ఈ రోజే రావడంతో అధికారులపై ఒత్తిడి కనిపించింది. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, కేంద్ర గిరిజన శాఖ మంత్రి అర్జున్ ముండా, సీఎం రేవంత్ రెడ్డి సమ్మక్కను దర్శించుకొని మొక్కులను సమర్పించుకున్నారు. ఉదయం గవర్నర్‌తోపాటు కేంద్రమంత్రి ప్రత్యేక హెలికాప్టర్‌లో గద్దెల వద్దకు చేరుకున్నారు. ఎత్తుబంగారాన్ని తల్లులకు సమర్పించారు. పసుపు, కుంకుమ, గాజులు చీరెలను సమర్పించారు. మధ్యాహ్నం 2.30 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి హెలికాప్టర్‌లో మేడారం చేరుకున్నారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, దనసరి అనసూయ, శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఎస్ఎస్‌వీ రెడ్డి, పాయం వెంకటేశ్వర్లు ప్రభుత్వ సీఎం శాంతికుమారి తదితరులతో కలిసి అమ్మవార్లను దర్శించుకున్నారు. అంతకుముందు మంత్రి సీతక్క సీఎంకు స్వాగతం పలకగా అధికారులు ఆలయ మర్యాదలతో గద్దెల వద్దకు తోడ్కొని వెళ్లారు. అలాగే రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తదితరులు తల్లులను దర్శించుకున్న వారిలో ఉన్నారు.



నేడు వన ప్రవేశం.. ముగియనున్న జాతర

గద్దెలపై కొలువుదీరి భక్తులకు ఆశీస్సులం దిస్తున్న వనదేవతలు శనివారం వనప్రవేశం చేయనున్నారు. దీంతో నాలుగు రోజుల పాటు వైభవంగా జరిగిన సమ్మక్క సారలమ్మ మహాజాతరకు తెరపడనుంది. శనివారం సాయంత్రం సుమారు 5 గంటలకు ప్రధాన పూజారి కొక్కెర క్రిష్ణయ్యతో పాటు మిగతా పూజారులు సమ్మక్క గద్దె వద్దకు చేరుకొని చివరి పూజలు చేసి.. తల్లి రూపాన్ని తీసుకొని చిలకలగుట్టపైకి తీసుకువెళ్లి నిజస్థానంలో ఉంచి వెనుదిరుగుతారు.

డోవూరులో బాసర త్రిపుల్ ఐటీ విద్యార్థిని అంత్యక్రియలు

- శిరీష ఆత్మహత్యతో గ్రామంలో విషాదఛాయలు
- కన్నీరుమున్నీరైన కుటుంబసభ్యులు



శిరీష(ఫైల్)

డోవూరులో శిరీష అంత్యక్రియల్లో బంధువులు

మనూరు, ఫిబ్రవరి 23 : నిర్మల్ జిల్లా బాసరలోని త్రిపుల్‌ఐటీలో గురువారం రాత్రి ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని శిరీష అంత్యక్రియలను శుక్రవారం సంగారెడ్డి జిల్లా మనూరు మండలంలోని స్వగ్రామమైన డోవూరులో నిర్వహించారు. తెనుగు శిరీష(17) బాసర త్రిపుల్‌ఐటీలో పీయూసీ మొదటి సంవత్సరం చదువుతోంది. శిరీష మండల కేంద్రమైన మనూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి వరకు చదువుకుని త్రిపుల్‌ఐటీలో సీటును సాధించింది. ఆమెను గురువారం ఉదయమే తండ్రి నర్సింలు డోవూరు నుంచి బాసరకు వెళ్లి త్రిపుల్‌ఐటీ కళాశాలలో వదిలి వచ్చినట్లు గ్రామస్థులు తెలిపారు. సాయంత్రం శిరీష సహచర విద్యార్థినులు స్టడి అవర్‌లో చదువుకోవడానికి వెళ్లినప్పటికీ ఆమె గదిలోనే ఉండిపోయి, ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్థులు తెలిపారు. శిరీష మృతదేహాన్ని శుక్రవారం ఉదయం స్వగ్రామమైన డోవూరుకు తీసుకువచ్చి వారి సొంత వ్యవసాయ క్షేత్రంలో దహన సంస్కారాలు నిర్వహించారు. శిరీషకు తండ్రి నర్సింలు, తల్లి రుక్మిణి, సోదరుడు ఉన్నారు. కాగా శిరీష ఆత్మహత్య చేసుకోవడానికి ముందు సూసైడ్‌నోట్ రాసినట్లు గ్రామస్థులు తెలిపారు. సూసైడ్ నోట్‌లో అదే గ్రామానికి చెందిన యువకుడు ఇటీవల ఆత్మహత్య చేసుకున్నాడని, అతడిని లెటర్‌లో బావగా పేర్కొంటూ, అతడు లేని జీవితం తనకు వ్యర్థమని, తాను ఆత్మహత్య చేసుకోవడం తప్పని తెలిసినప్పటికీ, జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకుంటున్నానని అందులో పేర్కొందన్నారు. తల్లిదండ్రులను తనను క్షమించడమే కాకుండా తల్లిని, సోదరుడిని చక్కగా చూసుకోవాలని కూడా ఆ లెటర్‌లో సూచించినట్లు తెలిపారు. శిరీష చిన్నతనం నుంచి చదువులో చురుకుగా ఉండేదని, దీంతో ఆమె తల్లిదండ్రులు శిరీష పైచదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తుందని బావించినప్పటికీ, ఆమె ఆత్మహత్య చేసుకోవడంతో వారు రోదించిన తీరు పలువురిని కంటతడిపెట్టించింది. తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. శిరీష మృతితో డోవూరులో విషాదచాయలు అలుముకున్నాయి.

ప్రతి మహిళా వ్యాపారవేత్తగా ఎదగాలి

- డీఆర్డీవో ఎం.జ్యోతి

నారాయణఖేడ్, ఫిబ్రవరి 23 : స్వయం సహాయక బృందంలోని ప్రతి మహిళా వ్యాపారవేత్తగా ఎదగాలని సంగారెడ్డి డీఆర్డీవో ఎం.జ్యోతి అన్నారు. శుక్రవారం ఆమె నారాయణఖేడ్ ఐకేపీ కార్యాలయాలన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె స్వయం సహాయక బృందాల మహిళలతో ముఖాముఖీ నిర్వహించి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళల ద్వారానే ఆర్థిక సాధికారిత సాధ్యమని, ప్రభుత్వం మహిళా సంఘాలను ప్రోత్సహిస్తుందన్నారు. అందువల్ల మహిళలు స్వయం సహాయక బృందాల ద్వారా పొందిన రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసి, వాటిని మార్కెటింగ్ చేస్తూ వ్యాపారవేత్తలుగా ఎదగాలన్నారు. తాము మహిళల్లో వ్యాపార నైపుణ్యాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం ఆమె జుక్కల్ శివారులోని మోడల్ మిల్లెట్‌ప్రాసెస్ యూనిట్‌ను సందర్శించి దానిని త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. హన్మంత్‌రావుపేట శివారులోని నర్సరీని సందర్శించినప్పటికీ నర్సరీలో మొక్కలు సక్రమంగా లేకపోవడంతో ఆమె అసహనం వ్యక్తం చేశారు. నర్సరీలో మొక్కలను పెంచడమే కాకుండా సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆమె వెంట నారాయణఖేడ్ ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఐకేపీ ఏపీఎం టిక్యా నాయక్, ఏపీవో మాణిక్‌రావు, సిబ్బంది ఉన్నారు. డీఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమెను ఐకేపీ సిబ్బంది ఘనంగా సన్మానించారు.

ఆ భవనం మా హాస్టల్‌కే ఇవ్వాలి

- చేర్యాలలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్ భవనంలో ఎస్సీ వసతి గృహాన్ని కొనసాగించాలని కోరుతున్న విద్యార్థులు

చేర్యాల, ఫిబ్రవరి 23 : అనాలోచిత చర్యలతో చేర్యాల పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్ భవనం నిరుపయోగంగా మారింది. సొంత భవనం ఉన్నప్పటికీ ఎస్సీ హాస్టల్ విద్యార్థులు ఇతర భవనంలో ఆశ్రయం పొందుతూ నానా తంటాలుపడుతున్నారు. గతంలో చేర్యాల మండలం వరంగల్ జిల్లాలో కొనసాగిన సమయంలో పట్టణంలోని బీసీ బాలుర, రెండు ఎస్సీ విద్యార్థుల వసతి గృహాలను ఒకే గూటికి చేర్చేందుకు ఇంటిగ్రేటెడ్ హాస్టల్ భవనాన్ని నిర్మించారు. కానీ సకాలంలో అందుబాటులోకి తీసుకురాలేకపోయారు. ఇదే క్రమంలో చేర్యాల మండలం సిద్దిపేట జిల్లాలో విలీనమైన సమయంలో సిద్దిపేటకు మహిళా గురుకుల డిగ్రీ కళాశాలను మంజూరు చేశారు. సొంతభవనం లేక కొన్నాళ్లపాటు వేరే చోట్ల నిర్వహింపజేశారు. చివరికి చేర్యాలలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్ భవనం నిరుపయోగంగా ఉండటంతో జనవరి 2017లో ఇందులోకి మార్చారు.

పాత హాస్టల్ భవన కూల్చివేతతో బీసీ హాస్టల్‌లోకి...

ఎస్సీ ఇంటిగ్రేటెడ్ హాస్టల్ భవనాన్ని గురుకుల కళాశాలకు అప్పగించడంతో చాన్నాళ్లు ఎస్సీ హాస్టల్ విద్యార్థులు పాడుబడిన భవనంలోనే తలదాచుకున్నారు. కానీ రూ.17కోట్లతో చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ భవన నిర్మాణంలో ఉన్న పాత హాస్టల్ భవనాన్ని కూల్చివేశారు. దీంతో పట్టణ శివారులోని బీసీ హాస్టల్ భవనంలోని మూడు గదులను కేటాయించారు.

మరో కళాశాలకు ఇచ్చే దిశగా..

ఆరేళ్లుగా గురుకుల డిగ్రీ కళాశాల భవనాన్ని వినియోగించుకున్న సంబంధిత అధికారులు ఎలాంటి షిఫ్టింగ్ ఆర్డర్స్ లేకున్నా అర్ధాంతరంగా తరలించారు. ప్రస్తుతం ఈ భవనంలో మరో మండలానికి చెందిన గురుకుల కళాశాలను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తుండటం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సొంత భవనం ఉన్నా సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు కేటాయించపోవడంతో తిప్పలు తప్పడం లేదు. ప్రస్తుతం సుమారు 55మంది విద్యార్థులు హాస్టల్‌లో ఉంటున్న క్రమంలో తమ ఇంటిగ్రేటెడ్ భవనాన్ని తమకే కేటాయించాలని విద్యార్థులు కోరుతున్నారు. స్వంత భవనంలో కొనసాగితే విద్యార్థుల సంఖ్య మరింతగా పెరగడంతో పాటు జూనియర్ కళాశాలగా తీర్చిదిద్దే అవకాశం ఉంది. తద్వారా చేర్యాల ప్రాంత ఎస్సీ పేద విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది.

ఎస్సీ హాస్టల్ విద్యార్థుల పట్ల వివక్ష



ఎస్సీ హాస్టల్ విద్యార్థుల పట్ల వివక్ష వహిస్తున్నారు. బీసీ హాస్టల్ భవనంలో చాన్నాళ్లుగా సతమతమవుతున్నా చిన్న చూపు చూస్తుండటం సబబు కాదు. ఇతర మండలాల కళాశాలలకు ఇస్తే స్థానిక విద్యార్థులకు అన్యాయం జరుగుతుంది. ఎస్సీ ఇంటిగ్రేటెడ్ భవనంలో ఎస్సీ హాస్టల్‌నే నిర్వహించి కళాశాలగా తీర్చిదిద్దాలి. లేనియెడల ఆందోళనలు కొన సాగిస్తాం.

- దాసరి ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లాం

ఇంటిగ్రేటెడ్ హాస్టల్ భవనాన్ని గురుకుల డిగ్రీకళాశాలకు అప్పగించడంతో ఎస్సీ హాస్టల్ విద్యార్థులు ఇబ్బం దులుపడుతున్నది వాస్తవమే. ప్రస్తుతం బీసీ హాస్టల్ భవనంలో ఉంటున్నారు. ఇంటిగ్రేటెడ్ బిల్డింగ్‌ను ఎస్సీ హాస్టల్‌కు కేటాయింపచే యాలని ఇటీవలే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లాం. ఇతర విభాగాలకు కేటాయించకుండా నావంతు కృషి చేస్తున్నాను.

- డీఎస్సీడీవో కవిత



చేర్యాలలోని ఇంటిగ్రేటెడ్ ఎస్సీ హాస్టల్ భవనం

స్ట్రాంగ్‌రూంలలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలి

- సంగారెడ్డి కలెక్టర్ వల్లూరి క్రాంతి



జహీరాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని స్ట్రాంగ్‌రూంను పరిశీలిస్తున్న సంగారెడ్డి కలెక్టర్ వల్లూరి క్రాంతి తదితరులు

జహీరాబాద్, ఫిబ్రవరి 23 : త్వరలో జహీరాబాద్ పార్లమెంట్ స్థానానికి ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో స్ట్రాంగ్‌రూంలలో ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని బాగారెడ్డి స్టేడియం గ్రౌండ్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోల్ ఇన్‌చార్జీలు, సెక్టోరియల్ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అవసరమైన సిబ్బందిని ముందస్తుగానే ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉదయంపూటే ఈవీఎంలను పంపిణీ చేయాలని ఆదేశించారు. ఆమె వెంట అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్డీవో రాజు, డీపీవో మల్లేశం, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

జాతీయ సదస్సులు జ్ఞాన సమూపార్జనకు సోపానాలు

- ప్రముఖ పర్యావరణ వేత్త ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డి



సదస్సులో మాట్లాడుతున్న ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డి

మెదక్ అర్బన్, ఫిబ్రవరి 23: జాతీయ సదస్సులు జ్ఞాన సమూపార్జనకు సోపానాలని ప్రముఖ పర్యావరణ వేత్త ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డి పేర్కొన్నారు. స్టేట్ వెల్ఫేర్ పాలసీస్ అండ్ సస్టేనెబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ అనే అంశంపై రెండు రోజుల పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఎంతో బాధ్యతాయుతంగా ఉంటూ జ్ఞానాన్వేషణకు కృషి చేయాలన్నారు. ఇలాంటి సెమినార్లు, వర్క్‌షాప్‌లు, సదస్సులు విద్యార్థులకు, పరిశోధకులకు ఎంతో విలువైన సమాచారాన్ని అందిస్తాయన్నారు. సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ దిలీప్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు మార్కుల కోసం పోటీ పడటం మానేసి టాలెంట్ కోసం చదవాలన్నారు. విద్యార్థులు త్రికరణశుద్ధిగా, గురువుకు అంకితభావంతో ఉంటూ విద్యనభ్యసించాలని సూచించారు. ప్రతిభకు మార్కులు కొలమానం కాదని, ప్రతిభ ఉంటే నేటి సమాజంలో మనుగడ ఉంటుందన్నారు. దేశంలో ప్రసుత్తం 21 శాతం మంది దారిద్ర్యరేఖకు దిగువన నివసిస్తున్నారని, ప్రసుత్త పరిస్థితుల్లో స్వయం అభివృద్ధి చాలా సమస్యలకు పరిష్కారమని సూచించారు. ఆ దిశగా విద్యార్థుల ప్రయత్నం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా.హుస్సేన్, వైస్ ప్రిన్సిపల్ సింహారెడ్డి, ప్రవీణ్‌కుమార్, గణపతి తదితరులు పాల్గొన్నారు.

అప్పుల ఊబిలో రైతులు.. సమస్యలు పట్టని ప్రభుత్వాలు

- ప్రతీ రైతుకు రూ.5 లక్షల ప్రత్యేక రుణ సౌకర్యం కల్పించాలి
- తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాకాల శ్రీహరిరావు డిమాండ్

మెదక్ అర్బన్, ఫిబ్రవరి 23: దేశానికి అన్నం పెట్టే అన్నదాతలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాకాల శ్రీహరిరావు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మెదక్‌లోని టీఎన్జీవో భవన్‌లో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పంటల సాగు కోసం అవసరమయ్యే డబ్బు కోసం రైతులు ప్రైవేటు వ్యక్తులను ఆశ్రయిస్తూ ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. సాగు పెట్టుబడుల కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నా వివిధ సాకులు చెబుతూ బ్యాంకులు మొండిచేయి చూపుతున్నాయని చెప్పారు. రైతుల సమస్యలను పాలకులు, ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. పంటకు లాభసాటి ధర, సాగు పెట్టుబడికి 3 రెట్లు తగ్గకుండా ఎమ్మెస్పీ ధరను నిర్ణయించాలని కోరారు. ఎలాంటి పంట నష్టం జరిగినా 30 రోజుల్లో రైతుకు నష్టపరిహారం చెల్లించే విధంగా కేంద్రం ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ పనులకు మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేయాలని, రైతు, కౌలు రైతులకు బ్యాంకుల నుంచి ఎలాంటి షరతులు లేకుండా రూ.5 లక్షల ప్రత్యేక రుణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు ఏకగ్రీవ తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదం తెలిపారు. సమావేశంలో రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు యాదాగౌడ్, అక్కమొల్ల మైసయ్య యాదవ్, శ్రీశైలం యాదవ్, వెంకటేశం, నర్సారెడ్డి, షేక్‌మదార్, నరేందర్, రాజు పాల్గొన్నారు.



రైతు తీర్మానాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న శ్రీహరిరావు

అమ్మలకు ప్రణమిల్లి..

సమ్మక్క, సారలమ్మల దర్శనానికి పోటెత్తిన భక్తులు



హుస్నాబాద్‌లో సమ్మక్క, సారలమ్మను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

సమ్మక్క, సారలమ్మలను భక్తులు అధిక సంఖ్యంలో దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పిల్లాజల్లను చల్లగా చూడమని అమ్మవార్లను వేడుకున్నారు. చిన్నా పెద్దా అంతా తరలి వచ్చి కోరికల్ని తీర్చాలని అమ్మవార్లను కోరుతూ నిలువెత్తు బంగారం సమర్పించారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు.

కోహెడ, ఫిబ్రవరి 23: మండలంలోని తంగళ్లపల్లి గ్రామ శివారు మోయ తుమ్మెద నది తీరాన వెలసిన సమ్మక్క, సారలమ్మ జాతర జనసంద్రమైంది. దాదాపు లక్ష మందికి పైగా భక్తులు హాజరై అమ్మవార్లను దర్శించుకున్నారు. పిల్లాపాపలను చల్లగా చూడమని మొక్కులు సమర్పించుకున్నారు. మండలంలోని పర్వేద, వింజపల్లి గ్రామాల్లో అమ్మవార్లకు భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

● **మద్దూరు:** దూళిమిట్ట మండలం కూటిగల్‌లో కోయపూజారుల ప్రత్యేక పూజల అనంతరం కొలువుదీరిన సారలమ్మ సమ్మక్క, పగిడిద్ద రాజు, గోవింద రాజుకు భక్తులు మొక్కులు సమర్పించారు. కోరికల్ని తీర్చాలని కోరుతూ నిలువెత్తు బంగారం సమర్పించారు.

● **చేర్యాల:** కొమురవెల్లి గ్రామశివారులోని గద్దెలపై కొలువుదీరిన సమ్మక్క, సారలమ్మలను దర్శించుకునేందుకు శుక్రవారం భక్తులు భారీగా తరలివచ్చారు. ఇంటిల్లిపాది అమ్మవార్లను దర్శించుకుని దండిగా మొక్కులు తీర్చుకున్నారు. నిలువెత్తు బంగారం సమర్పించారు. పలువురు బంగారాన్ని భక్తులకు పంపిణీ చేశారు. యాటపోతులు, కోళ్లను బలి ఇచ్చి ఇంటిల్లిపాది సహపంక్తి భోజనాలు చేశారు. కాగా కొమురవెల్లి ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

● **హుస్నాబాద్:** హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు వద్ద శుక్రవారం జరిగిన సమ్మక్క, సారలమ్మల జాతరకు భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. శివసత్తుల పూనకాలు, ఎత్తు బంగారాలతో వేలాది మంది భక్తులు సమ్మక్క, సారలమ్మల గద్దెలను దర్శించుకుని మొక్కులు సమర్పించుకున్నారు. పట్టణంలోని రేణుకా ఎల్లమ్మ గుడి, సిద్దేశ్వరుని గుడి, ఎల్లమ్మ చెరువు, పరిసర ప్రాంతాల్లో గుడారాలు వేసుకుని విడిది చేశారు. జాతర ప్రాంగణం భక్తులతో నిండిపోయింది.

● **నంగునూరు:** సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామంలో శుక్రవారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లకు మొక్కులను చెల్లించుకున్నారు. మేడారం జాతరకు వెళ్ళలేని భక్తులు ఇక్కడే నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించుకున్నారు. అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించారు. జాతరకు వచ్చిన భక్తులు అమ్మవార్లకు పూజలు చేసిన అనంతరం కోళ్లను, మేకలను బలిచ్చి అక్కడే కుటుంబ సమేతంగా సహపంక్తి భోజనాలు చేశారు. శనివారం సమ్మక్క సారలమ్మలు వన ప్రవేశంతో ఉత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు. జాతర సందర్భంగా మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎడ్ల సోమిరెడ్డి, బద్దిపడగ కిష్టారెడ్డి, సంగు పురేందర్, కోల రమేశ్ గౌడ్, తిప్పని నాగేందర్, ఎంపీటీసీ బెదురు తిరుపతి, వెంకటేశం తదితరులు అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు

● **బెజ్జంకి:** బెజ్జంకి మండలంలోని దేవక్కపల్లి, తోటపల్లి, వడ్లూరు, గుండారం గ్రామాల్లో శుక్రవారం సమ్మక్క సారలమ్మను భక్తులు దర్శించుకుని ఎత్తు బంగారం (బెల్లం)ఎదుర్కోల్లతో అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. గురువారం రాత్రి దేవక్కపల్లిలో అమ్మవార్లను మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం జాతర కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఆయా గ్రామాల్లో జరుగుతున్న జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు.



కోహెడ మండలం తంగళ్లపల్లి గద్దెలవద్ద క్యూలో వేచి ఉన్న భక్తులు



దేవక్కపల్లిలో..

స్టాక్ రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలి

● జిల్లా వ్యవసాయ శాఖ అధికారి

కొండపాక, ఫిబ్రవరి 23 : కొండపాక మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్ శుక్రవారం తనిఖీ చేశారు. మండలంలోని వెలికట్ట, కొండపాక, బందారం, కుకునూరుపల్లిలలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీలర్లు తమ దుకాణాల్లో బిల్లు పుస్తకాలు, స్టాక్ రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. గ్రౌండ్ బ్యాలెన్స్ తప్పనిసరిగా సమానంగా ఉండాలని చెప్పారు. లేనిచో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతీ షాపుకు నేమ్ బోర్డు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. స్టాక్ రిజిస్టర్ ఫారమ్-ఎస్‌లోనే ఉండాలని ఆదేశించారు. వానాకాలం, యాసంగిలో ఒకే పొలంలో సంవత్సరాల తరబడి వరి సాగు చేయడం వల్ల వరిలో సల్ఫర్ దుష్ప్రభావాన్ని గమనిస్తామని, దీని వల్ల 30 నుంచి 50 శాతం వరకు పంట దిగుబడి తగ్గుతుందని తెలిపారు. అలాగే సాధారణంగా చెరువుల కింద పొలాల్లో, కాలువల కింద నీటిపారుదల ఎల్లప్పుడూ ఉండే పొలాల్లో సల్ఫేడ్ దుష్ప్రభావాన్ని ఎక్కువగా గమనిస్తామన్నారు.



ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి

విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండదు

● విద్యుత్ శాఖ డీఈ భాను ప్రసాద్

వర్గల్, ఫిబ్రవరి 23 : వ్యవసాయానికి, గృహ అవసరాలకు నిరంతర విద్యుత్ అందజేస్తామని, విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండబోదని విద్యుత్ శాఖ డీఈ భాను ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం వర్గల్ మండలం గౌరారంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో డిమాండ్‌కు అనుగుణంగా సరిపడే మెరుగైన విద్యుత్‌ను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ముఖ్యంగా రైతాంగానికి యాసంగి సీజన్‌లో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన విద్యుత్‌ను అందిస్తామని అన్నారు. అందుకోసం పూర్తి ప్రణాళికను సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏడీఈ శ్రీనివాస్, ఏఈలో సంతోష్ కుమార్, శ్రీనివాస్, సుధీర్, సబ్ డివిజన్ సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న భానుప్రసాద్

ఎంపీడీవోకు సన్మానం

మిరుదొడ్డి, ఫిబ్రవరి 23: మిరుదొడ్డి మండల ఎంపీడీవో రాజిరెడ్డి బదిలీపై వెళ్లిన విషయం తెలిసిందే. శుక్రవారం మిరుదొడ్డి ఎంపీడీవో కార్యాలయంలో రాజిరెడ్డిని ఎంపీపీ సాయిలు, ఎంపీపీ ఉపాధ్యక్షుడు రాజు శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీఓ జహిరోద్దీన్, సూపరింటెండెంట్ నారాయణ, పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు పహీం, కార్యదర్శులు తదితరులున్నారు.

దొంగలపై కేసు నమోదు

మద్దూరు, ఫిబ్రవరి 23: మోటార్ల దొంగతనాలపై రైతులు చేసిన ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ షేక్ యూనస్ మహ్మద్ అలీ తెలిపారు. ఈ విషయమై ఎస్ఐ మాట్లాడారు. మద్దూరు మండలంలోని ధర్మారం గ్రామ రైతు కూరెల్ల బాలయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు మోటార్ల దొంగలపై కేసు నమోదు చేసుకుని సమగ్ర విచారణ చేపట్టినట్లు తెలిపారు. గతంలో కూడా పొలంలో మోటార్లు దొంగతనాలకు గురయ్యాయని రైతు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం

దుబ్బాక, ఫిబ్రవరి 23: ప్రతిఒక్కరూ ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ వనితాభూంరెడ్డి అన్నారు. శుక్రవారం దుబ్బాక ఆర్యవైశ్యభవన్‌లో మెడికేర్ రీచ్ సూపర్‌స్పెషాలిటీ హైద్రాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది తదితరులున్నారు.

26న పొద్దు తిరుగుడు కొనుగోలు కేంద్రం ప్రారంభం

హుస్నాబాద్ టౌన్, ఫిబ్రవరి 23 : ఈ నెల 26వ తేదీన హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో పొద్దు తిరుగుడు గింజల కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభిస్తారని సింగిల్ విండో అధికారులు తెలిపారు. ప్రభుత్వ మద్దతు క్వింటాలుకు రూ. 6760 ఉందని, రైతు సోదరులు ఈ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సెప్టిక్‌ట్యాంక్ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో వేస్తే కఠిన చర్యలు

● మునిసిపల్ కమిషనర్ గొల్కొండ నరసయ్య



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ నరసయ్య

గజ్వేల్, ఫిబ్రవరి 23: సెప్టిక్‌ట్యాంక్ వ్యర్థాలను బహిరంగప్రదేశాలలో, మురికికాలువల్లో వేస్తే కఠినచర్యలు తప్పవని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మునిసిపల్ కమిషనర్ గొల్కొండ నరసయ్య హెచ్చరించారు. గజ్వేల్ పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో శుక్రవారం సెప్టిక్ ట్యాంకర్ల యజమానులతో ఆయన సమావేశమయ్యారు. సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలను సేకరించేటప్పుడు తప్పనిసరిగా పర్సనల్ ప్రొటెక్షన్ ఎక్విప్‌మెంట్ కిట్‌ను ధరించాలని సూచించారు. సేకరించిన వ్యర్థాలను ఎఫ్ఎస్‌టీపీ(ఫీకల్ స్లడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్)కు తరలించాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో పారబోస్తే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని, మునిసిపల్ ద్వారా సదరు వాహనాల లైసెన్సులను రద్దు చేస్తామన్నారు.

జగదేవ్‌పూర్ కళాశాల వార్షికోత్సవం

జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 23: జగదేవ్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగదేవ్‌పూర్, మర్కూక్, తుర్కపల్లి మండలాల్లోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. జగదేవ్‌పూర్ మండల విద్యాధికారి ఉదయ భాస్కర్‌రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల జగదేవ్‌పూర్ తరపున వివిధ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గత సంవత్సరం వార్షిక పరీక్షల్లో 1000కి 948 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచిన విద్యార్థిని హసీన(బైపీసీ)కి నరసింహారామయ్య స్మారక పురస్కారం, రూ. 4000 నగదు బహుమతిని ఎస్ఆర్ పీపుల్స్ ట్రస్ట్ జగదేవ్‌పూర్ ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీభానోతు రాజన్న, అధ్యాపకులు చాందీకుమారి, వాడకట్టు శ్రీనివాస్, ఆచార్య శ్రీధర్, శేఖర్, మోహన్‌దాస్, శ్రీనివాసరావు, స్వామి, సతీష్, లక్ష్మారెడ్డి, దాసు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

తూప్రాన్, ఫిబ్రవరి 23: తూప్రాన్ పట్టణ పరిధి పడాలపల్లికి చెందిన బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట డీసీసీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారిలో పడాలపల్లికి చెందిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మట్టెల ఆంజనేయులుయాదవ్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు గండి మల్లేశ్‌యాదవ్, బీఆర్ఎస్ నాయకులు లంబ లవకుమార్, లంబ వెంకటేశ్‌యాదవ్, వర్గంటి స్వామి గౌడ్ ఉన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లెర్ల రవీందర్‌గుప్తా, మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్లు శ్రీశైలంగౌడ్, రవీందర్‌రెడ్డి, పార్టీ నాయకులు చెలిమెల రఘుపతి, భగవాన్‌రెడ్డి, సిద్ధిరాములుగౌడ్, శశిభూషన్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు సీవీ రామన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

● అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్

రాయపోల్, ఫిబ్రవరి 23: విద్యార్థులు సీవీ రామన్‌ను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్ పిలుపునిచ్చారు. రాయపోల్ మండలం బేగంపేట ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఆమె సీవీ రామన్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన వివిధ సైన్స్ ఎగ్జిబిట్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యాభ్యాసం చేశానని పేర్కొన్నారు. పదో తరగతి విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బాలయ్య ఎంఈవో నర్సవ్వ, ఎంపీటీసీ వెంకటయ్య హెచ్ఎం అంజిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్

చింతమడకలో శివాలయం శంకుస్థాపనకే పరిమితం

● నిధులున్నా మొదలు కాని పనులు

సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 23: శివాలయం పునర్నిర్మాణం కోసం శంకుస్థాపన చేసి రెండు సంవత్సరాలు గడిచినా, కనీసం పనులను కూడాబ ఇంకా ప్రారంభించ లేదు. సిద్దిపేట రూరల్ మండలంలోని చింతమడక గ్రామంలో ఉన్న శివాలయం పునర్నిర్మాణం కోసం రూ2.50కోట్లు నిధులు మంజూరయ్యాయి. 2022 ఫిబ్రవరి 3న అప్పటి ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు శంకుస్థాపన చేశారు. గ్రామంలో రామాలయం నిర్మించినట్టే శివాలయం నిర్మిస్తామని మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రకటించి నిధులు మంజూరు చేసినప్పటికీ, అధికారుల నిర్లక్ష్యం వల్ల నిర్మాణం జరగడంలేదని గ్రామస్థులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆలయ పునర్నిర్మాణ పనులను ప్రారంభించాలని కోరుతున్నారు. సంవత్సరం క్రితం గ్రామంలో జరిగిన బొడ్రాయి ప్రతిష్ఠాపన వేడుకల్లో శివాలయం చుట్టూ ఉన్న ప్రహరీని కూల్చాల్సి వచ్చింది. అయితే ఆలయ పునర్నిర్మాణం జరుగుతుందనే ఉద్దేశంతో తిరిగి ప్రహరీని కూడా నిర్మించలేదు. ఆలయం చుట్టూ అపరిశుభ్రంగా ఉండిపోయింది. ఆలయ పున నిర్మాణం త్వరగా చేపట్టాలని గ్రామస్థులు వేడుకుంటున్నారు.



చింతమడకలో శివాలయం



శిలాఫలకం

రామాలయం మాదిరిగానే శివాలయం



గ్రామంలో నిర్మించిన రామాలయం మాదిరిగానే శివాలయాన్ని నిర్మించాలని మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు అవసరమైన నిధులు మంజూరు చేశారు. అయినప్పటికీ ఆలయ పున నిర్మాణ పనులు చేపట్టకపోవడం బాధాకరం. ఈ విషయమై మాజీ మంత్రి హరీశ్ రావు పలుమార్లు అధికారులకు ఆదేశాలు జారీచేసినా నిర్లక్ష్యం వహించారు. ఆలయం పున నిర్మాణం త్వరగా చేపట్టాలి.

రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలు దూరం

కొండపాక, ఫిబ్రవరి 23 : రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలు బారి నుంచి తప్పించుకోవచ్చని ట్రాఫిక్ సీఐ రామకృష్ణ, త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్ పేర్కొన్నారు. కొండపాక మండలం దుద్దెడ టోల్ ప్లాజా వారి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన, ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. అనంతరం కార్డియాక్ అరెస్ట్ అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్ చేసే విధానాన్ని జిల్లా వైద్యాధికారి కాశీనాథ్ టోల్ ప్లాజా సిబ్బందికి చూపించారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఇండిపెండెంట్ ఇంజనీర్ పీవీ రావు, టోల్ ప్లాజా డీజీఎం విజయ్ భాస్కర్ రెడ్డి, ప్లాజా సీనియర్ మేనేజర్ ఎంఎస్‌వై రావు, మేనేజర్ అశోక్ రెడ్డి పాల్గొన్నారు.



సీపీఆర్ విధానాన్ని సిబ్బందికి వివరిస్తున్న జిల్లా వైద్యాధికారి కాశీనాథ్

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

సిద్దిపేట టౌన్, ఫిబ్రవరి 23: రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు సిద్దిపేట జిల్లా క్రీడాకారులను ఎంపిక చేసినట్లు అథ్లెటిక్స్ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి కర్రోళ్ల వెంకటస్వామిగౌడ్‌లు తెలిపారు. శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని మినీ స్టేడియం మైదానంలో అథ్లెటిక్స్ సంఘం సిద్దిపేట జిల్లా ఆధ్వర్యంలో అండర్ 14, 16, 18, 20 విభాగంలో ఓపెన్ కేటగిరీలో, 400 మీటర్ల పరుగుపందెంలో బాలబాలికలకు వేరువేరుగా ఎంపిక పోటీలను నిర్వహించారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 25న హైదరాబాద్‌లోని కొల్లూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి పన్యాల రామేశ్వర్‌రెడ్డి, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కడకంచి ఉప్పలయ్య గ్యాదరి కుమార్, క్రికెట్ కోచ్ విజయ్, ప్రతినిధులు కృష్ణ కుమార్, నిషంక్ గౌడ్, లీలానంద, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మూఢనమ్మకాలను వీడాలి

చిన్నకోడూరు, ఫిబ్రవరి 23 : సైన్స్ ఎంతో అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఇప్పటికీ మూఢనమ్మకాలను నమ్మడం దురదృష్టకరమని సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను విద్యార్థులకు సూచించారు. మండలంలోని అల్లీపూర్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో, శుక్రవారం విద్యార్థినిలకు మూఢనమ్మకాల నిర్మూలన, విద్య ఆవశ్యకత, మహిళల రక్షణ అనే అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.

●**నంగునూరు:** గ్రామాల్లో మూఢనమ్మకాలను నమ్మొద్దని, చిన్న చిన్న తగాదాలతో జీవితాలను నాశనం చేసుకోవద్దని సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను అన్నారు. గురువారం రాత్రి నంగునూరులో రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ భాస్కర్ రెడ్డితో కలిసి పోలీసులు నిర్వహించిన కనువిప్పు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మూఢనమ్మకాలు,మంత్రాలు తంత్రాలు, సామాజిక రుగ్మతలు,రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, హెల్మెట్ వినియోగం పై ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.



పాఠశాలలో మాట్లాడుతున్న సీఐ శ్రీను

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

హుస్నాబాద్, ఫిబ్రవరి 23 : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందాడు. ఈ సంఘటన హుస్నాబాద్ పట్టణంలోని సిద్దిపేట రోడ్డులో శుక్రవారం రాత్రి చోటుచేసుకున్నది. కోహెడ మండలం మైసంపల్లి గ్రామానికి చెందిన వెంగళం అశోకచారి (50) ద్విచక్రవాహనంపై హుస్నాబాద్ నుంచి మైసంపల్లికి వెళ్ళుతున్నాడు. ఏమైందో తెలియదు గాని రోడ్డుపైతీవ్ర గాయాలతో పడి ఉండగా ఈ సంఘటన చూసిన పలువురు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి అతన్ని పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. అయితే ప్రమాదం ఎలా జరిగిందనేది తెలియరాలేదు. మృతదేహన్ని పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి మార్చురికి తరలించారు. మృతునికి భార్య నలుగురు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నాడని గ్రామస్థులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సమసిన ప్రభుత్వ భూమి కబ్జా వివాదం

కొండపాక, ఫిబ్రవరి 23 : కొండపాక మండలం ఖమ్మంపల్లి గ్రామంలో ప్రభుత్వ భూమి కబ్జా వివాదం తాత్కాలికంగా సద్దుమణిగింది. శుక్రవారం ఇరువర్గాల మధ్య ఒప్పందం కుదిరింది. రెవెన్యూ అధికారులు వచ్చి 130 ఎకరాల ప్రభుత్వ భూమిని కొలిచేంతవరకు ఎవరూ కూడా ఆ భూముల్లోకి వెళ్ల కూడదని ఒప్పందం చేసుకున్నారు. ఖమ్మంపల్లి గ్రామం నుంచి ఎంపీటీసీ యాదగిరి, మాజీ సర్పంచ్ దామ శంకరయ్య, ఎన్సాన్‌పల్లి నుంచి వచ్చిన సంతోష్‌రెడ్డి, వినోద్‌ల మధ్య ఈ ఒప్పందం జరిగింది. అధికారులు వెంటనే స్పందించి వివాదాన్ని పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఇసుక డంపుల స్వాధీనం

బెజ్జంకి, ఫిబ్రవరి 23 : ఎలాంటి అనుమతులు లేకుండా మండలంలోని గాగిల్లాపూర్ గ్రామ శివారులో అక్రమంగా నిల్లచేసిన ఇసుక డంపులను సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ పోలీసులు శుక్రవారం తనిఖీ చేసి ఇసుక డంపలను బెజ్జంకి పోలీసులకు అప్పగించారు. బెజ్జంకి ఎస్ఐ క్రిష్టారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గాగిల్లాపూర్ గ్రామ శివారులో అక్రమంగా నిల్వ చేసిన పది ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుకను సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ పోలీసలు స్వాధీనం చేసుకుని తమకు అప్పగించినట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న ఇసుకను రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు. కాగా స్వాధీనం చేసుకున్న ఇసుకను రెవెన్యూ అధికారులు గంటల వ్యవధిలోనే గోప్యంగా వేలం వేసినట్లు సమాచారం. ఆ అధికారికి అనుకూలంగా ఉన్నవారు రూ. 10 వేల డీడీ బ్యాంకులో కట్టి ఆ అధికారికి అప్పగించారు. ఇసుక వేలంపై మండలంలో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. దీని పై తహసీల్దార్ ఎర్రోల్ల శ్యామ్‌ను ఫోన్‌లో సంప్రందించగా సమాధానం దాట వేశారు.



ఇసుక డంపును పరిశీలిస్తున్న పోలీసులు

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్

నంగునూరు, ఫిబ్రవరి 23 : నంగునూరు మండలం ఖాత పెద్ద వాగు నుంచి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను శుక్రవారం సీజ్ చేసినట్లు రాజగోపాలపేట ఎస్ఐ భాస్కర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని ఖాత గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ సిరిగిరి సంపత్ ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు అంక్షాపూర్ గ్రామ సమీపంలో పట్టుకున్నట్లు తెలిపారు.

బాల్యవివాహాలు చేస్తే చట్టపరమైన చర్యలు

● జిల్లా సంక్షేమాధికారి కె.సావిత్రి

గజ్వేల్, ఫిబ్రవరి 23: బాల్యవివాహాలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా సంక్షేమాధికారి కె.సావిత్రి హెచ్చరించారు. గజ్వేల్ మండలంలోని ఓ గామానికి చెందిన 13ఏళ్ల బాలికకు వివాహం చేస్తున్నారన్న సమాచారంతో, గజ్వేల్ సీడీపీవో వెంకట్రాజమ్మ, బీఆర్‌బీ కోఆర్డినేటర్, డీసీపీవో, ఏఎస్ఐ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులు, సిబ్బందితో కలసి అక్కడికి చేరుకుని ఆ వివాహాన్ని అడ్డుకున్నారు. బాలికను సంరక్షణా కేంద్రానికి తరలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాల్య వివాహాలు చేయడం చట్ట విరుద్ధమన్నారు.

కరాటేలో ప్రతిభ కనబరిచిన మహతి విద్యార్థులు

గజ్వేల్, ఫిబ్రవరి 23: కరాటేలో గజ్వేల్ మహతి విద్యానికేతన్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. రుద్రమదేవీ మెగా కప్ 4వ జాతీయ ఓపెన్ కరాటే, కుంగ్‌ఫూ ఛాంపియన్‌షిప్ పోటీలు యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో జరిగాయి. మహతి విద్యానికేతన్ పాఠశాలకు చెందిన ఏగుడురు విద్యార్థులు బంగారు పతకాలను, తొమ్మిది మంది విద్యార్థులు వెండి పతకాలను సాధించినట్లు కరస్పాండెంట్ తెలిపారు.

డీపీహెచ్‌ఎంఈయు(3194) జిల్లా కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గ సభ్యులు

సిద్దిపేట టౌన్, ఫిబ్రవరి 23: సిద్దిపేట జిల్లా పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ (3194) సిద్దిపేట జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం సిద్దిపేట పట్టణంలో సిద్దిపేట, హుస్నాబాద్, గజ్వేల్ డివిజన్ నాయకుల ఆధ్వర్యంలో యూనియన్ అధ్యక్షుడిగా కాల్వ చక్రధర్, కార్యదర్శిగా చెరుకు భాస్కర్, పీఆర్‌వోగా మల్లయ్య ఇతర సభ్యులను ఎన్నుకున్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికైన నూతన కార్యవర్గం, జిల్లాలోని వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల సంక్షేమానికి పాటుపడుతుందని, న్యాయమైన కోరికలు ప్రజాస్వామ్యబద్ధంగా అధికారులతో పక్షపాతం లేకుండా అలుపెరుగని కృషి చేస్తుందన్నారు.

అవకతవకలకు పాల్పడితే చర్యలు

● డీఆర్డీవో అడిషనల్ పీడీ బాలకృష్ణ

జగదేవ్‌పూర్ , ఫిబ్రవరి 23: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ అభివృద్ధి ఉపాధి హామీ పనుల్లో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని డీఆర్డీవో అడిషనల్ పీడీ బాలకృష్ణ హెచ్చరించారు. శుక్రవారం జగదేవ్‌పూర్ మండల పరిషత్ కార్యాలయం వద్ద ఈజీఎస్ 14వ విడత సామాజిక తనిఖీ ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని 29 గ్రామపంచాయతీలో రూ. 3.90 కోట్ల పనులు చేపట్టగా, అట్టి పనులపై తనిఖీని చేపట్టారు. సామాజిక తనిఖీలో గ్రామాలలో జరిగిన పనుల్లో పొరపాట్లను అడిషనల్ పిడి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అడిషనల్ పీడీ బాలకృష్ణ మాట్లాడుతూ ఉపాధిహామీకి సంబంధించిన ఏడు రకాల రికార్డులతో పాటు, నర్సరీ, హరితహారం రికార్డులను తప్పనిసరిగా మెయింటెనెన్స్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఈజీఎస్ విజిలెన్స్ అధికారి ప్రభాకర్, జూనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారి సంతోష్, ఎంపీఓ శ్రీనివాస్ వర్మ, పీఏసీఎస్ చైర్మెన్ ఇంద్రసేనారెడ్డి, మునిగడప ఎంపీటీసీ కిరణ్‌గౌడ్, ఏపీఓ రామలక్ష్మి, టెక్నికల్ అసిస్టెంట్ రాజు, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన నాయకులు

సిద్దిపేట టౌన్, ఫిబ్రవరి23: సిద్దిపేట మున్సిపల్ కమిషనర్‌గా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన కే. ప్రసన్నరాణిని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ప్రసన్నరాణిని సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు గ్యాదరి మధు, కొలన్ నరేష్, గయాజుద్దీన్, హబీబ్, లతీఫ్, గడ్డం సంతోష్‌గౌడ్, చేపూరి సిద్దిరాములుగౌడ్, నజ్జు తదితరులు పాల్గొన్నారు.

చెడు అలవాట్లకు బానిసలు కాకూడదు

●మిరుదొడ్డి ఎస్ఐ పర్శరాములు

మిరుదొడ్డి, ఫిబ్రవరి 23: విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా ఉండాలని మిరుదొడ్డి ఎస్ఐ పర్శరాములు సూచించారు. శుక్రవారం అక్బర్‌పేట-భూంపల్లి మండలం రుద్రారం గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, మానవ అక్రమరవాణా అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చదువుకునే సమయంలో ప్రేమపెళ్లిళ్ల చేసుకుని జీవితాలను పాడుచేసుకోవద్దని సూచించారు. ఆడపిల్లల రక్షణ కోసం షీటీం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఏఎస్ఐ కిషన్, కానిస్టేబుల్‌లు వీణా, మమత, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.